## అడల్ట్స్ ఓన్లీ! A

# చిలిపి లిపి

టి.వెంకటేష్

తుంపర తుంపరగా మంచుపూల వర్షం.

అంతటా హరిత వర్ణ సౌందర్యలాస్యం.

కురుస్తోన్న వర్షంలో తడుస్తోన్న బిల్హణ్ మనసు ఆనందరాగాన్ని హమ్ చేస్తోంది.

చేతుల్లో చేతక్ కళ్ళెంలేని గుర్రంలా పరుగులు తీస్తోంది.

హఠాత్తుగా కళ్ళ ముందు తళుక్కున మెరుపు... అందులో శ్రీజ సంపంగి నవ్వు...

అంత వానలోనూ బిల్హణ్ వళ్ళు ఉష్ణకాసారమే అయింది.

తనూ ఎప్పటి నుంచి ఎదురుచూస్తోందో...!

గుమ్మంలో నిండుపూలవనంలా శ్రీజ.

''అయ్యయ్యో! బాగా తడిశారే. వర్షం వెలిశాక రావచ్చుగా. ఇక్కడ ఏముందో అంతపని...'' వత్తిపలికి టవల్ అందుకుంది.

బిల్హణ్ షర్టులోంచి పొట్లం బయటకు తీశాడు. తడిసిన మల్లెల పరిమళం శృంగార సుగంధాన్ని ఒలికించింది.

''థాంక్స్...'' మురిపెంగా అందుకుంది.

''ఒట్టి థాంక్సేనా...!'' శ్రీజ ముఖంపై తలను విదిల్చాడు.

''ఏయ్ ఏమిటిది? దగ్గరకు రాకండి. నాకు చలేస్తుంది బాబు'' అని దూరంగా జరగబోతోంటే చటుక్కున కౌగిలించుకున్నాడు. తను విదిల్చిన నీటి ముత్యమొకటి ఆమె అధరాలపై మెరుస్తోంటే తమకంతో దాన్నందుకున్నాడు.

ఆ అనుభూతి మైకం నుండి బలవంతంగా తేరుకొని ''తలను తుడవనివ్వండి. లేదంటే జలుబుతో …గ్రహం చేయాల్సి వస్తుంది'' అని బిల్హణ్ తలపై టవల్‌ను కప్పింది.

శ్రీజ తలను తుడుస్తోంటే హాయిగా, మత్తుగా ఉంది బిల్హణ్‌కి.

ఆమె ఎదకు దగ్గరగా అతని తల. టవలులోంచి కన్నెత్తి పైకి చూశాడు. అర చెదరిన పయ్యెద. అతని చూపువిరుల వనంలో చిక్కుకున్న తుమ్మెదయింది.

ఇదంతా ఓరకంటితోనే గమనిస్తూ ''అబ్బ ఇలా చంటి పిల్లాడిలా కదులుతోంటే ఎలా తుడవాలండీ?'' అని బిల్హణ్ తలను బలవంతంగా వంపి నర్మగర్భంగా నవ్వుకుంది.

ఈసారి బిల్హణ్ చూపు ఆమె నాభి సుడిగుండంలో కొట్టుకుపోయింది. ఇంకాగలేక నాభిని సున్నితంగా తడిచేశాడు.

''ఏయ్ ఏమిటీ అల్లరి. ఇంకా తలను పూర్తిగా తుడవనే లేదు'' చిరుకోపం ప్రదర్శిస్తూ మరలా మృదుహస్తాలను ఆడించసాగింది.

ఐనా వినకుండా నడుము మడతను అదిమాడు.

''అబ్బబ్బ మీ చిలిపితనాన్ని తట్టుకోలేను బాబు. ఇలాగైతే నే తుడవను'' బుంగమూతి పెట్టి నడుము చుట్టూ పెనవేసుకున్న భర్త చేతులను వదిలించుకోబోయింది.


అతను వదిలితేగా! ఇంకాస్త పట్టు బిగించాడు గోముగా.

''ఓహో ఇప్పుడర్థమయింది. వర్షమంటే ఇష్టమనే వంకతో తడిసి వచ్చింది ఇందుకేనా?'' కిలకిల నవ్వింది.

''బలే కనిపెట్టేశావే హని. ఆహా...! పొగలేని కుంపట్లు అంటే ఏమిటో అనుకున్నాను. ఎంత వెచ్చదనం...'' యదలోయలో ముఖాన్ని రాస్తూ గొణిగాడు.

''ఊహూ! శ్రీహరి చలికి శ్రీకుంచంబుల అభయం లేదా...!'' తనూ పరవశిస్తూ పలవరించింది.

శ్రీజ మాటకారితనాన్ని ఎంజాయ్ చేస్తూ ఆమె ఒడిలోకి వాలాడు. తనకేసి గర్వంగా చూస్తోన్న తాళిని చేతుల్లోకి తీసుకుని ''శ్రీ దీనిదెంత అదృష్టమో కదా! ఒక్క నిముషం కూడా నీ సుందర దేహాన్ని వదలదు. ఆఖరుకు స్నానించే వేళ కూడా విడువదు. అలాగే నేను కూడా నీ వంటిపై...'' చెవిలో గుసగుసలాడాడు.



''ఆహా! ఆశ...'' అని అతని బుగ్గను మృదువుగా గిల్లింది.

''ఏమిటి నీ వంటిపై పసిపాపలా పారాడకూడదా!'' సిగ్గుతో తామరలైన శ్రీజ కలువపూల బుగ్గను మునిపంటితో నొక్కాడు.

బయట వర్షపు జోరు. మదిలో మోహపు ఏరు. వారి వలపుల తలపులు తెరుచుకొని గది తలుపులు మూసుకున్నాయి.

★★★

"ఏమండోయ్! మిమ్మల్నే... అలా పేపర్‌లోకే తలదూర్చకపోతే నావైపు ఓమారు చూడకూడదూ" అంది యశోదమ్మ.

చప్పున పేపరును మడిచి "ఇన్నాళ్ళకు ఇంత అందంగా, సరసంగా పిలిచావే" అంటూ భార్యని నిలువెల్లా చూశాడు విశ్వనాథం.

"చూడమంది అందుకు కాదు. పెళ్ళై నెలరోజులైనా అమ్మాయి నుంచి ఒక్క కార్డుముక్క అందలేదు. ఉన్న ఒక్క అమ్మాయిని బాగా చదివించాము. గారంగా పెంచాము. ఈడూ, జోడూ బాగుంటుందని మా తమ్ముడికి ఇచ్చి పెళ్ళి చేయమంటే వినలేదు"

"ఇప్పుడేమైందే?" భార్య మాటలకు అడ్డుతగిలాడు విసుగ్గా.

"యోగ్యుడని ఎవరో అనామకుణ్ణి మీ ఇష్ట ప్రకారం అల్లుడిగా తెచ్చారు. అతనితో కాపురానికి ఊరుగాని ఊరుకు పంపారు. అక్కడ అమ్మాయి ఎలాగుందో ఏమిటో? రాత్రి భయంకరమైన పీడకల... అల్లుడు మన అమ్మాయిని హింసిస్తూ చంపేస్తున్నాడని. కట్నం అక్కర్లేదు అన్నప్పుడే నాకనుమానం వచ్చింది. అతనిలో ఏదో లోపముంటుందని. మంచివాడు కాదని నేనంటే మీరు వింటేగా. వెంటనే వెళ్ళి అమ్మాయిని చూసి వద్దామండి" చెమటలు పట్టిన ముఖంతో సన్నగా కంపించసాగింది.

"ఓసి పిచ్చిదానా! అదా సంగతి. కలలో జరిగిన దానికే ఇంత కలత పడుతున్నావు. ఒకవేళ..."

"అమంగళం మాటలు పలకండి" గబుక్కున అతని నోటికి చేతిని అడ్డుపెట్టింది.

"అల్లుడు ఉత్తముడే. అన్నీ విచారించి ఈ పెళ్ళి చేశాను. మమకారం నీ చేత అలా మాట్లాడిస్తుంది. సరే నీమాట ఎందుకు కాదనాలి. ఐనా నీ ఆరోగ్యం అంత బాగోలేదు. నీవెందుకు? నే చూసి వస్తా. అనవసరపు బెంగ పెట్టుకోవద్దు" అని అభయమిచ్చాడు.

★★★

బి.హెచ్.ఇ.ఎల్‌లోకి ఎంటర్ కాగానే క్లోజ్ ఫ్రెండ్ రాజు కనిపించి విష్ చేయబోయి వింతగా బిల్హణ్‌కేసి చూశాడు.

"ఏరా రాజు. అలా చూస్తున్నావేం? రోజూ చూసే ఫేసే కదా నాది. ఏం కనబడుతోంది కొత్తగా" చిన్నగా స్మైల్ ఇచ్చి ప్రశ్నించాడు.

"అబ్బే అదేం లేదురా. కళ్ళు కాస్త ఎర్రబడినట్టు ఉంటేనూ" మాట మార్చాడు రాజు.

"అవునా రాత్రంతా నిద్ర లేదు" కళ్ళు నులుముకుంటూ అన్నాడు.

"తెలుస్తూనే వుంది" మందహాసంతో గొణిగాడు రాజు.

"అది కాదురా. రాత్రి ఇంట్లో కరెంటు... దోమలు..."

"నాకు తెలుసులేరా. పదపద సెక్షన్‌లోకెళ్ళి తీరిగ్గా మాట్లాడుకుందాం" అంటూ బిల్హణ్ భుజంపై చేయివేసి నడిపించుకెళ్ళాడు.

కాసేపటికి ఎమ్.డి. నుంచి కబురొస్తే రూమ్‌లోకి వెళ్ళాడు బిల్హణ్. చల్లని ఏ.సి. మలయమారుతంలా సోకింది.

ఎమ్.డి. ఏదో చెప్పబోతూ దగ్గరగా ఉన్న బిల్హణ్ చెంపను ఓమారు పరిశీలనగా చూశాడు. అనుభవం నేర్పిన పాఠం అర్థమయిందేమో! లిప్తపాటు కాలంలో ఆయన పెదాలపై దరహాస చంద్రిక మెరిసింది.

"సీ మిస్టర్ బిల్హణ్. ఈ వారంలో ఫారిన్ డెలిగేట్స్ వస్తున్నారు. మన ఎలక్ట్రికల్ ఇంజనీర్లందరూ తప్పక ఈ మీటింగ్‌లో పాల్గొనాలి. ముఖ్యంగా నీవు. ఇదిగో స్టడీ ఫైలు" అంటూ ఇచ్చాడు.

"థ్యాంకూ సర్!" అని వచ్చేశాడు బిల్హణ్.

లంచ్ అవర్లో బిల్హణ్ ప్రక్కనే స్టెనో గీత కూర్చుంది. ఆమె తన బాక్స్‌ను విప్పబోయి బిల్హణ్ చెంపకేసి చూసి కిసుక్కున నవ్వుకుంది.

బిల్హణ్‌కు గీత నవ్వు అర్థం కాలేదు.

'ఏమిటి? ఉదయం నుంచి అందరూ నన్ను చూసి చిన్నగా నవ్వుకుంటున్నారు ఏముంది నా ముఖంలో' అనుకుంటూ బుర్రగోక్కున్నాడు.

ముసిముసిగా ఇంకా నవ్వుతూ తనే అంది- "ఏమండోయ్! మీ శ్రీమతిగారు బుగ్గపై భలే స్వీట్ సింబల్ ప్రజెంట్ చేశారే"

చప్పున వెళ్ళి అద్దంలోకి చూశాడు. అప్పుడర్థమైంది. రాజు, ఎమ్.డి.. గీత నవ్వుల వెనుక మర్మం.

'లేటైనందువల్ల, ఆఫీసుకొచ్చే హడావుడిలో తనూ చూసుకోలేదు. శ్రీజ చూసిందీ చూసి చెప్పలేదో!' అనుకుంటూ చెంపపై చేతిని తుడుముకున్నాడు. తెల్లని బుగ్గపై కందిన రెండు మునిపంటి గాట్లు కొట్టొచ్చినట్లు వెక్కిరించాయి.

'ఐనా నాకు నొప్పి అనిపించలేదా? ఓహ్ ముద్దరాలు ముద్దుగా ముద్రిస్తే ముద్రలు తప్ప మరే బాధ ఉండదేమో!' స్వగతంగా గొణుక్కుంటూ స్టాఫ్ ముందుకి వెళ్ళడానికి ఈసారి సిగ్గుపడిపోయాడు. శ్రీజ చేసిన చిలిపి పనికి తనూ రెండింతలు అల్లరి చేయాలని ఇంటికి త్వరగా వెళ్ళాడు.

★★★

తలుపు తెరచుకుని లోనికెడితే ఎక్కడా శ్రీజ అలికిడి లేదు. ఉసూరు మన్నాడు. ఇంతలో బాత్రూమ్‌లో నీళ్ళ సవ్వడి...

సీను అర్థమవగానే బిల్హణ్ మనసు వసంతమై స్పందించింది. వయసు గ్రీష్మమై జ్వలించింది. ఇంకా అతను అనుభూతిస్తుండగానే తలుపు తెరుచుకుంది.

---

## బాడ్ సెక్స్



"ఈరోజుల్లో ఎక్కడ చూసినా సెక్సే. పార్కుల్లో, థియేటర్లలో, సినిమాల్లో, టీవీల్లో అంతా సెక్స్‌మయమే బెడ్‌రూమ్‌లో తప్పించి" అంటున్నారు సెక్సాలజిస్ట్‌లు. ఇటీవలే జరిగిన పరిశోధనలనుబట్టి సెక్సాలజిస్ట్‌లు ఏం చెబుతున్నారంటే పడకగదుల్లో శృంగారవాంఛ తగ్గిపోతుందట. ఆ కారణంగా నూటికి నలభై శాతం మంది స్త్రీ, పురుషులు తీవ్రమైన సెక్స్ రాహిత్యంతో అలమటిస్తున్నారట. పురుషుల్లో వత్తిడి, బిజీ, అనారోగ్య కారణాల వల్ల సెక్స్ సామర్థ్యం తగ్గుతూ వస్తుందనీ, వయాగ్రాలాంటి మందులు వాడినా తాత్కాలిక ఉపశమనమే కానీ పర్మనెంట్ పరిష్కారం దొరకటం లేదట. ఆ కారణంగా నలభై ఐదు శాతం మంది స్త్రీలు భావప్రాప్తి గురించి తెలియకుండానే మొక్కుబడిగా సెక్స్‌లో పాల్గొంటున్నారు. పురుషుల్లో సెక్స్ సామర్థ్యం తగ్గుతూ వుండటం, స్త్రీలు భావప్రాప్తి పొందలేకపోవటం రెండూ 'బాడ్ సెక్స్' క్రిందే వస్తాయనీ అర్జంటుగా దీనికి శారీరక, మానసిక పరిష్కారాలు అన్వేషించాలని సెక్సాలజిస్టులు ఉద్బోధిస్తున్నారు.

-ఆదెళ్ళ

...ంచిన ఆకాశంపై వెలసిన ... రివిల్లులా, కడిగిన ముత్యం... శ్రీజ. తన్మయ ...త్వంతో అలాగే చూస్తుండిపోయాడు ...ల్హణ్.

"పిపింగ్‌టామ్ ఏమి చేస్తున్నావి...డ?" సెక్సీగా నవ్వుతూ ప్రశ్...ంచింది.

"అదేం పేరు..." ముఖం చిట్లి...చాడు బిల్హణ్.

"ఇలా బాత్రూముల్లో స్నానం ...స్తోంటే దొంగచాటుగా అంద...ను కన్నాల్లోంచి చూసేవాళ్ళ నిక్‌నేమ్" కురులను తు...చుకుంటూ అంది.

"నేనేం చూడలేదు అలాంటి వ...కాదు" అన్నాడు ఉక్రోషంగ...

భర్త అభినయానికి గలగల నవ్వ...కుని "సరెలెండి మీరు చాలా చాలా బుద్ధిమంతులు సరేనా!" అంటూ వెళ్ళబోయి...ది.

చివాల్న చీర కొంగందుకున్నాడు

"అదే అలా రెండుసార్లు ఒత్తిప...కావెందుకు? అయితే నేను ...ంచివాణ్ణి కాదన్న మాట. పోకిరివాణ్ణే అన్నమాట. తుం...రిపని చేస్తే పోలా" అంటూ ...జ అధర మధువును అందుకోబోయాడు.

"వదలండీ. మీరు త్వరగా స్నా...ం చేస్తే ఇద్దరమూ దేవి గుడికి ...ళ్ళొద్దాము" భర్త పెదాల దాడిని అరచేత్తో అడ్డుకుంది.

"నేను గుడికి రాను. ఏ దేవి ద...నం అక్కర్లేదు. ఈ దేవేరితో ...లాగే వుంటాను" ఆమె నుంచి వస్తోన్న పరిమళానికి మ...త్తుగా కళ్ళు మూసుకున్నాడు.

"అయ్యో మా అమ్మ..."

టక్కున వదిలేశాడు.

"అంతా ఒట్టిదే" అని వెక్కిరిస్తు... సీతాకోక చిలుకలా పరుగు... తీసింది.

★★★

దీపాలు వెలిగాయి. తాపాలు ర...లాయి.

శ్రీజ మల్లెలను మాలగా కడుత... టీవి చూస్తోంది.

బిల్హణ్ మెల్లగా పక్కన చేరాడు. ...ండు మల్లె మొగ్గలను తీసుకు...ని ఆమె బుగ్గలపై సుతారంగా విసిరాడు. సత్యభామల... చూసింది. మరలా విసిరాడు. ...మరలా చూసింది. ఈ అల్లరిని చూడలేక కరెంటు ఓ ...నిముషం కళ్ళు మూసుకుంది.

వచ్చిన లక్కీఛాన్స్‌ను వదులుకో...డు బిల్హణ్. ఆ చీకటిలో 'ప్చ్'.. అన్న శబ్దం గడియారపు అలారమంత గట్టిగా విని...ంచింది. ఆ ఘాటైన శబ్దానికి ...రెంటు ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. ఏమీ జరగనట్టు శ్రీజ టీవీనే చూస్తోంది. ...ణ్‌కైతే ఆశ్చర్యం, ఆనందం రెండూ కలిగాయి. కారణ...ం ముద్దు పెట్టింది శ్రీజ కాబట్టి...

కాజోల్ స్విమ్మింగ్ సూట్‌లో కనిపిస్తే కావాలని కళ్ళు పెద్దవి చేసుకుని మరీ చూశాడు. నెత్తిపై మొట్టికాయ వేసి టీవీ కట్టేసింది.

తలనిండా మల్లెపూలను తురుముకుంది. తన వాలు జడను ఒక్కసారిగా బిల్హణ్ ముఖానికి విసిరి మరీ వెళ్ళింది గదిలోకి.

"శ్రీ నీవొట్టి అల్లరిపిల్లవి. చూడు ఎలా చెక్కిలిని కొరికావో" అమాయకంగా చెంపను చూపాడు.

"నీవూ తక్కువేమి కాదు. ఇక్కడ చంద్రవంకలా ఎలా గిల్లావో చూడు..." అంటూ పైట తీయబోయింది.

ఊపిరి బిగపట్టి ఆశగా తలను ఇంకొంచెం ముందుకు జరిపాడు బిల్హణ్.

"అమ్మో ఆశ" అంటూ ఊరించి పైటను సర్దుకుంది.

"ఏది, ఏది చూడనీ నన్ను" అని తన మీదకు వాలాడు. శ్రీ చూపులు లైటుకేసి చూశాయి ఆర్పమన్నట్టు.

"దీపం మన్మోథరాగో- ద్దీపం లక్ష్మీకరం మదికి భయహరమౌ
దీపం లేని రతుల్సుఖ- లోపములని చీకటిలో వెక్కిరింతలో"

ఓ కవి రాసిన పద్యం చెప్పి 'లైటుండని' అని శ్రీజ మెడవంపులో మోహ రాగం మీటాడు.

★★★

తలవని తలంపుగా ఉదయాన్నే వచ్చిన మామగారిని చూసి కుశల ప్రశ్నలు అడిగాడు బిల్హణ్. ఇద్దరూ సోఫాలో కూర్చుని కాఫీ సిప్ చేస్తోన్నారు.

"ఆ చెంపపై గీతలేమిటి బాబు?" కళ్ళ జోడు సవరించుకుంటూ సందేహంగా ప్రశ్నించాడు విశ్వనాథం.

ఊహించని ఆ ప్రశ్నకు బిల్హణ్ నోటిదగ్గరి కాఫీ పొలమారి లుంగీపై పడింది. నిన్నటి సీను మరలా మామగారు పునరావృతం చేసేసరికి ఏమి చెప్పాలో తెలియలేదు. శ్రీజ నవ్వుకోవడం చూసి "మీ అమ్మాయినే అడగండి" అని సిగ్గుతో తప్పుకున్నాడు.

కూతురుకేసి చూశాడు.

శ్రీజ ముసిముసిగా నవ్వుకుంటూ వంటగదిలోకి పరుగుతీసింది.

సీను అర్థం కాకపోయినా, అడగకముందే క్షేమమందించిన కూతురి నవ్వును చూసి ఆయన ప్రయాణ బడలిక కాస్త ఇట్టే తేలిపోయింది.

★

# పంచుకుంటే పెరుగుతుంది

మనిషి సంఘజీవి. ...నిషికి మనిషి సహాయం, చేయూత ఏదో ఒక ...రిస్థితిలో తప్పనిసరి అవుతుంది. ఈ లోకంలో ...తీ వ్యక్తికీ ఇతరులతో పంచుకోదగినది ఏదో ఒ...టి వుంటుంది. పంచుకోదగినది పంచుకుంటే ... మానసికంగా పొందే ఆనందమే వేరు.

రోడ్డు మీద వెళ్తూ ఒక వ్యక్తి ...లానా చోటుకు దారి చూపించమని మిమ్మల్ని అ...గుతాడు. దారి చెప్పి, మార్గం చూపించి, మీ 'మ...చి' అనే సొత్తుని పంచుకుంటారు. అలాగే రోడ్డు మీద నడుస్తున్న అంధుడికి సహకరించి రోడ్డు ద...టించడంలో ఒక సంతృప్తి వుంటుంది. ఏ సంపదా ...వ్వలేని సంతృప్తి అది. ఇంకొకరికి సహాయపడాల...టే మీరు ధనవంతులే అయి వుండాలన్న రూలేమీ లేదు. దయాదాక్షిణ్యాలతో, కనికరంతో, విన...యంతో, మర్యాదతో కూడిన మనసుంటే మీరు ...నవంతులే!

మాటలో, చేతలో ఒకరికి ...హాయపడి, దరిద్రుడు కూడా ధనవంతుడు... మారవచ్చు. సహా...ం చేసిన వారిపట్ల కృతజ్ఞత వుండటం ఒక గొప్ప గుణం. మీ శక్తిసామర్థ్యాలు, నైపుణ్యత పంచు...ంటున్న కొద్దీ పెరుగుతాయి. ఒక సుప్రసిద్ధ ...్యాయవాది ఒక ధర్మ సంస్థకు తన విజ్ఞానంతో సహకరించవచ్చు. ఒక వడ్రంగి అనాథ శరణాల...ానికి తన సహకారం అందించవచ్చు. సుప్రసిద్ధ చిత్రకారుడు రోగి పడుకున్న గదిలో పెయి...టింగ్స్ చిత్రీకరించవచ్చు. ఎవరు ఎవరికైనా తమ ...హాయ సహకారాలని అందించవచ్చు.

...ఎదుటివారిని గౌరవించండి. అప్పుడే మీలో పంచు...కోవలసిన సౌభాగ్యాలు మరింత వృద్ధి పొంద...తాయి. ఒక హోటలు గది మీరు అద్దెకు తీసుకు...న్నప్పుడు మీరు అడిగిన వెంటనే వెయిటర్ మీకు ...కావలసింది తెచ్చి ఇస్తాడు. అప్పుడు మీరు ఆ వెయిటర్‌ని చూసి "ఎంతో సహాయం చేసావు" అని ప్రశంసించండి. మీ అభిమానాన్ని అతడు గుర్తుంచుకుంటాడు. మీకు మరింత గౌరవంతో పనులు చేయడం ప్రారంభిస్తాడు.

మీరు ఒక ఆఫీసులో మేనేజరో, సూపర్‌వైజరో అయితే, మీ దగ్గర పని బాగా చేసేవాళ్ళని ప్రశంసించాలి. అది వారికి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. అప్పుడు వారు ఇంకా శ్రద్ధగా పనిచేస్తారు. మీరు ఒక వ్యాపారస్థులైతే..మీ కస్టమర్లని ఆదరించి అభిమానించాలి. కస్టమర్సు చెప్పేది సావకాశంగా వినాలి. అది మీ వ్యాపారాభివృద్ధికి దోహదపడుతుంది.

మీకు ఉన్నది మీరు పంచుకుంటే ఆశించిన దానికంటే గొప్ప ధనికులు అవుతారు. "ఈ మార్గంగుండా ఒకేసారి వెళ్తారు. మీరు చేయదలచుకున్న మంచిని ఇప్పుడే చెయ్యండి. ఈ మార్గంలో మీరు ఇంకోసారి వెళ్ళకపోవచ్చు."

—స్వాతి